

హెల్మెట్ రక్షణ కవచం : ఎస్‌పి

కడప అర్బన్ : ద్విచక్ర వాహనదారుల ప్రాణాలకు హెల్మెట్ రక్షణ కవచం లాంటిదని, తప్పనిసరిగా ధరించాలని ఎస్‌పి అన్బురాజన్ సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. హెల్మెట్ ధరించకుండా వాహనాలు నడిపే వారికి మోటార్ వాహన చట్టం మేరకు జరిమానా విధిస్తారని తెలిపారు. హెల్మెట్ ధరించి బైక్‌లపై ప్రయాణించడం వల్ల ప్రమాదాలలోని మరణాలను తప్పించవచ్చని పేర్కొన్నారు. టూ వీలర్ ప్రమాదాల నియంత్రణకు హెల్మెట్ పై అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. డ్రైవింగ్ చేసే వారితో పాటు వారి వెనుక కుర్చున్న వారూ మృతి చెందుతున్నారని పేర్కొన్నారు. ఎంతో మంది యువత రోడ్డు ప్రమాదాల బారిన పడి ప్రాణాలు పోగొట్టుకుని, వారి కుటుంబాలకు తీరని శోకం కలిగిస్తున్నారని తెలిపారు. జిల్లాలోని ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో వాహనదారులకు ట్రాఫిక్ నిబంధనలు, రోడ్డు భద్రతపై అవగాహనా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. వాహనదారులు పోలీస్ శాఖకు సహకరించాలని తెలిపారు.

ఆశలన్నీ టమోటా పైనే!

- జిల్లాలో వేల ఎకరాలలో పంట సాగు
- గిట్టుబాటు ధరల కోసం ఎదురుచూపు

ప్రజాశక్తి - చాపాడు

మైదుకూరు నియోజకవర్గంతో పాటు జిల్లాలోని పలు మండలాల్లో రబీ సీజన్‌లో రైతులు టమోటా పంటను సాగు చేపట్టారు. జిల్లాలో అధికంగా మైదుకూరు మండల పరిధిలో అధికంగా సాగుచేశారు. మైదుకూరు మండల పరిధిలోనే 6వేల ఎకరాల వరకు సాగైంది. దువ్వూరు, చాపాడు, ఖాజీపేట మండలాలలో 2 వందల ఎకరాలలో, ఇతర మండలాలలో 50 ఎకరాలలోపు టమోటాను రైతులు సాగు చేశారు. ముందుగా సాగుచేసిన టమోటా దిగుబడి వారం, పది రోజుల్లో ప్రారంభంకానుంది. డిసెంబర్ మొదటి వారం నుంచి దిగుబడి అధికంగా రానుంది. టమోటా ఎకరా సాగుకు విత్తనాలు, ఎరువులు, పురుగుమందులకు రూ. 30 వేల వరకు ఖర్చులు అవుతున్నాయని రైతులు పేర్కొంటున్నారు. ప్రస్తుతం మార్కెట్‌లో కిలో రూ. 15-20 వరకు అమ్మకాలు చేపడుతున్నారు. ప్రస్తుతం మన ప్రాంతంలో అమ్మకాలు చేపట్టే టమోటాను మదనపల్లి, చిత్తూరు ప్రాంతాల నుంచి దిగుమతి చేసుకుంటున్నారు. మైదుకూరు ప్రాంతంలో ముందస్తుగా సాగుచేసిన పంట 30 కిలోల బాక్స్ ధర రూ.250 పలుకుతున్నాయని రైతులు పేర్కొంటున్నారు. రాబోయే నెలరోజుల పాటు వర్షాలు కురిస్తే పంట దెబ్బతిని దిగుబడులు తగ్గుతాయని రైతులు వాపోతున్నారు. ఈ ఏడాది ఖరీఫ్ సీజన్‌లో సాగు చేసిన ఉల్లి పంట అధిక వర్షాలకు దెబ్బతిని దిగుబడులు పూర్తిగా తగ్గాయి. నూర్పిడి సమయంలో ధరలు కూడా గణనీయంగా తగ్గడంతో రైతులు తీవ్రంగా నష్టపోయారు. ఉల్లి దిగుబడి పూర్తయిన తర్వాత ధరలు పెరుగుతున్నాయి. గత నెలలో క్వింటా రూ.700 పలికిన ఉల్లి గడ్డలు ప్రస్తుతం రూ.1800 పలు కుతున్నాయి. ఉల్లి సాగుచేసిన రైతులు అన్ని విధాల నష్టపోయారు. దీంతో రైతుల ఆశలన్నీ టమోట పంటపై పెట్టుకున్నారు. 30 కిలోల బాక్స్ ధర రూ. 300 నుంచి రూ. 600 వరకు గత ఏడాది అమ్మకాలు జరిగాయి. కేవలం ఈ ఏడాది ఒక నెలపాటు ఈ ధరలు ఉంటే ఎకరాకు రూ. 50 వేల వరకు ఆదాయం వస్తుందని రైతులు పేర్కొంటున్నారు. ఎకరా టమోటా పంటలో వారానికి 100 బాక్సుల వరకు దిగుబడి వస్తుందని తెలి పారు. ధరలు కాస్త బావుంటే ఎరువులు, పురుగుమందులు పిచికారి చేసి పంటను జనవరి చివరి వరకు కాపాడుకోవచ్చని రైతులు సూచిస్తున్నారు. ప్రస్తుతం సాగుచేసిన టమోట పంట ఆశాజనకంగా ఉందని, పురుగు బెడద కూడా కాస్త తక్కువగా ఉందని రైతులు పేర్కొంటున్నారు.

మైదుకూరు మండల పరిధిలో సాగవుతున్న టమోటా పంట

ఎకరాకు రూ.30 వేలు ఖర్చు అవుతోంది



టమోటా సాగు ఎకరాకు రూ. 30 వేల వరకు ఖర్చులు అవుతున్నాయి. ప్రస్తుతం పంట ఆశాజనకంగా ఉంది. ధరలు ఏ విధంగా ఉంటాయో అని ఆందోళనగా ఉంది. ఎరు వులు, పురుగు మందులు, కూలీల ఖర్చులు అధిక మయ్యాయి. దిగుబడులు చేతికి వచ్చే సమయానికి ధరలు ఉండడం లేదు. టమోటా ధరలు ఆశాజనకంగా ఉంటాయని భావిస్తున్నాం.

-వెంకటసుబ్బయ్య, టమోటా రైతు, గొల్లపల్లి.

పంట ఆశాజనకంగా ఉంది

టమోటా పంట ప్రస్తుతం ఆశాజ నకంగా ఉంది. ఈ నెల చివరి నాటికి దిగుబడులు ప్రారం భమవుతాయి. ప్రస్తుతం ధరలు 30 కేజీల బాక్స్ రూ. 250 వరకు పలుకుతున్నాయి. పంట చేతికి వచ్చే సమయానికి ధరలు పెరుగుతాయని భావిస్తున్నాం. అధిక వర్షాలు పడకపోతే టమోటా ద్వారా లబ్ధి పొందే అవకాశం ఉంటుంది.

-వెంకటరావ్, టమోటా రైతు, వెంకటాపురం, మైదుకూరు.

పోరాటాలతోనే సమస్యలు పరిష్కారం

వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి అన్వేష్

ప్రజాశక్తి-కాశినాయన

గ్రామాలలో పేదల సమస్యలు పరిష్కారం కావాలంటే అది ఒక్క పోరాటాలతోనే సాధ్యమవుతుందని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి అన్వేష్ పేర్కొన్నారు సోమవారం మండల కేంద్రంలోని నరసాపురంలో వ్యవసాయ కార్మిక సంఘం నాల్గవ మహాసభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మండల కమిటీని ఏకగ్రీవంగా ఎన్నిక చేశారు. మండల అధ్యక్షులుగా బాబు, ప్రధాన కార్యదర్శిగా ఇత్తడి నారాయణ, ఉపాధ్యక్షులుగా ఓబులపత్తి వీరితో పాటు పదిమందిని కమిటీ ఏర్పాటు చేశారు. అనంతరం అన్వేష్ మాట్లాడుతూ ప్రభుత్వం ఒక పక్క నవరత్నాల పేరుతో ప్రజలకు అనేక విధాలుగా డబ్బు పంపిణీ చేస్తూ మరో వైపు నిత్యావసర రేట్లు పెంచి ప్రజల నడ్డి విరుస్తోందని చెప్పారు. పేదలకు కనీసం రెండు ఎకరాల బంజర భూమిని పంపిణీ చేయడంలో ప్రభుత్వం విఫలమైందని ఆయన అన్నారు. 200 రోజులు ఉపాధి పనులు కల్పించాలని, రూ. 600 రూపాయల కూలి చేయాలని ఆయన డిమాండ్ చేశారు. కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటీ సభ్యులు వీరయ్య సిపిఎం పార్టీ మండల అధ్యక్షులు పోలయ్య బాలయ్య పల్లె గంగనపల్లె వరికుంట్ల ఆకుల నారాయణపల్లె సావిశెట్టిపల్లె ఇటుకలపాడు ఆమగంపల్లె గ్రామాల ప్రజలు పాల్గొన్నారు

ఆర్ఐకి వినతి పత్రం అందజేస్తున్న వ్య.కా.స జిల్లా కార్యదర్శి అన్వేష్

అక్కెంగుండ్లలో భూ పంపిణీ చేయాలి

మండల పరిధిలోని అక్కెం గుండ్ల పొలంలోని గ్రామ సభ నిర్వహించి భూ పంపిణీ చేయాలని అన్వేష్ డిమాండ్ చేశారు స్థానిక తహశీల్దార్ కార్యాలయం ముందు నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పదేళ్ల నుంచి ప్రభుత్వం భూ పంపిణీ చేయలేదని పేర్కొన్నారు. అనంతరం ఆర్ఐకి వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటీ సభ్యులు వీరయ్య, డివిజన్ కమిటీ సభ్యులు ఇత్తడి నారాయణ, మండల సిపిఎం నాయకులు పోలయ్య, ప్రజలు పాల్గొన్నారు

కమిషనర్‌కు సమస్యను వివరిస్తున్న సిపిఎం నాయకులు

డ్రెయినేజీ ఏర్పాటు చేయాలని వినతి

కడప అర్బన్ :నగరంలోని అక్కాయపల్లి 46/1 సచివాలయం పరిధిలో ఉన్న శాస్త్రినగర్ దర్గామిట్టలో వర్షపు నీరు, డ్రెయినేజీ సమస్యతో ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని సిపిఎం నగర కార్యదర్శి రామమోహన్ తెలిపారు. సోమవారం కార్పొరేషన్ స్పందనలో కమిషనర్ సూర్య సాయిప్రవీణ్ చంద్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా రామమోహన్ మాట్లాడుతూ 57/ 210 డోర్ నంబర్ శ్యామల హోటల్ వీధి చివర డ్రెయినేజీ సరిగా లేకపోవడంతో వర్షపు నీరు రోడ్డు పైనే ప్రవహిస్తుందని పేర్కొన్నారు. తక్షణమే డ్రెనేజీ కాలువ మరమ్మతులు చేపట్టాలని తెలిపారు. కమిషనర్ జోక్యం చేసుకుని వర్షపు నీటి, డ్రెయినేజీ సమస్యను పరిష్క రించాలని అధికారులను ఆదేశించారు. కమిషనర్‌ను కలిసిన వారిలో నాయకులు చంద్రారెడ్డి, దస్తగిరి రెడ్డి పాల్గొన్నారు.

ఫిర్యాదులపై సత్వరం స్పందించాలి

ప్రజాశక్తి - కడప అర్బన్

జిల్లాలో బాధితులు పోలీసు శాఖకు ఇచ్చే ఫిర్యాదుల పట్ల సత్వరం స్పందించి తగు చర్యలు తీసుకోవాలని ఎస్‌పి అన్బురాజన్ పోలీసు అధికారులను ఆదేశించారు. సోమవారం నగరంలోని జిల్లా పోలీసు కార్యాలయంలో 'స్పందన' కార్యక్రమంలో బాధితులతో స్వయంగా ముఖాముఖి మాట్లాడి, వీడియో కాన్ఫరెన్స్ ద్వారా వారి సమస్యలను తెలుసుకున్నారు. 'స్పందన' ఫిర్యాదులకు అత్యధిక ప్రాధాన్యత ఇవ్వాలని, నిర్ణీత సమయంలో వాటిని పరిష్కరించి బాధితులకు న్యాయం చేయాలని పోలీసు అధికారులను ఆదేశించారు.

అర్జీలను వేగవంతంగా పరిష్కరించాలి

ప్రజాశక్తి- కడప అర్బన్

'స్పందన' కార్యక్రమం ద్వారా స్వీకరించిన అర్జీదారుల సమస్యలను వేగవంతంగా పరిష్కరించాలని అన్ని శాఖల అధికారులను జిల్లా రెవెన్యూ అధికారి గంగాధర్‌గౌడ్ ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ స్పందన హాల్లో ప్రజా ఫిర్యాదుల స్వీకరణ స్పందన కార్యక్రమం నిర్వహించారు. జిల్లా రెవెన్యూ అధికారి గంగాధర్ గౌడ్‌తో పాటు స్పెషల్ కలెక్టర్ రామమోహన్, డ్వామా, డిఆర్‌డిఎ పీడీలు యదుభూషన్‌రెడ్డి,పెద్దిరాజు, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు నరసింహులు, చంద్రమోహన్, అనుడ విసి శ్రీలక్ష్మి హాజరై ప్రజల నుంచి ఫిర్యాదులను స్వీకరించారు. ఈ సందర్భంగా డిఆర్‌ఒ మాట్లాడుతూ ఫిర్యాదుదారుల విజ్ఞప్తులను సంబంధిత అధికారులు క్షేత్ర స్థాయిలో క్షుణ్ణంగా పరిశీలించి పారదర్శకంగా విచారణ చేసి, అర్జీదారుడు సంతృప్తిచెందేలా నిర్ణీత గడువులోపు తప్పనిసరిగా పరిష్కరించాలన్నారు. కార్యక్రమంలో సిఇఒ వెంకట రావు, డిఎంఅండ్‌హెచ్‌ఒ డాక్టర్ నాగరాజు, రిమ్స్ సూపరింటెండెంట్ డాక్టర్ వెంకటేశ్వరరావు, మెప్మా, ఐసిడిఎస్ పీడీలు రామమోహన్‌రెడ్డి, రాణి, సమగ్ర శిక్ష పీడీ ప్రభాకర్ రెడ్డి, గృహ నిర్మాణ శాఖ పీడి కృష్ణయ్య, ఎల్‌డిఎం దుర్గా ప్రసాద్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

అక్రమ చేపల వేటను అరికట్టాలి

టిడిపి బెస్త సాధికార కమిటీ రాష్ట్ర కన్వీనర్ రామ్‌ప్రసాద్

ప్రజాశక్తి - కడప అర్బన్

మాట్లాడుతున్న రామ్‌ప్రసాద్

సోమశిల బ్యాక్ వాటర్‌లో చేపడుతున్న అక్రమ చేపల వేటను అరికట్టాలని టీడీపీ బెస్త సాధికార కమిటీ రాష్ట్ర కన్వీనర్ యాటగిరి రామ్‌ప్రసాద్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం టిడిపి కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సోమశిల బ్యాక్ వాటర్‌లోని బద్వేలు పరిధి గట్టుపల్లె, బ్రాహ్మణ పల్లె, రాజుపాలెం, అట్లూరు మండలంలోని మల్లినేపట్నం, ముత్తుకూరు, గొల్లపల్లె, ఆకుతోటపల్లె, నందలూరు మండలాలలో ఫిష్ మాఫియా ఇతర రాష్ట్రాలు, జిల్లాల నుంచి నైపుణ్యం గల సముద్రపు వేటగాళ్లను 100లాది మందిని తీసుకువచ్చారని పేర్కొన్నారు. వెంటనే మత్స్య శాఖ జిల్లా అధికారులు స్పందించి బద్వేలు, అట్లూరులలో దాడులు నిర్వహించి అలివి వలలను సీజ్ చేయడం తో పాటు, ఫిష్ మాఫియాపై చట్టపరమైన చర్యలు తీసుకుని మత్స్య సంపదతో పాటు బెస్తల జీవన హక్కులను కాపాడాలని కోరారు.

జగనన్న నిర్మాణ పనుల్లో పురోగతి సాధించాలి

జాయింట్ కలెక్టర్ సాయికాంత్ వర్మ

ప్రజాశక్తి - కడప అర్బన్

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న నవరత్నాలు పేదలందరికీ జగ నన్న గృహ నిర్మాణ పథకం, ప్రాధాన్యత భావన నిర్మాణ పనుల ప్రక్రియను వేగవంతంగా, యుద్ధప్రాతిపదికన చేసి లక్ష్యాన్ని అధిగమించాలని జాయింట్ కలెక్టర్ సాయి కాంత్ వర్మ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సభాభవన్ లో గృహనిర్మాణ శాఖ సమీక్షా సమావేశంలో జగనన్న కాలనీలు, ప్రాధాన్యత భవన నిర్మాణ పురోగతి, మౌలిక వసతులు, జగనన్న సంపూర్ణ గృహహక్కు, ఓటీఎస్ ప్రక్రియల యాక్షన్ ప్లాన్ తో పాటు అభివృద్ధి పనులు, ప్రభుత్వ పథకాల అమలు తీరు, పురోగతిపై ఎజెండాలపై మండల స్థాయి, నియోజకవర్గ స్థాయి ప్రత్యేక అధికారులు, హౌసింగ్ ఇంజినీర్ అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న నవరత్నాలు కార్యక్రమం, పౌర సేవలు, సంక్షేమ పథకాలు ప్రజలకు సంతృప్త స్థాయిలో అందేలా ప్రతి అధికారీ నిబద్ధతతో పని చేయాలన్నారు. కార్యక్రమంలో కడప, బద్వేలు, జమ్మలమడుగు, పులివెందుల ఆర్డీవోలు ధర్మచంద్రా రెడ్డి, వెంకట రమణ, శ్రీనివాసులు, వెంకటేష్, హౌసింగ్ పీడీ కృష్ణయ్యతో పాటు అనుబంధ శాఖల అధికారులైన నియోజకవర్గ, మండల ప్రత్యేకధికారులు, మున్సిపల్ కమిషనర్లు, తహశీల్దార్లు, ఎంపిడివోలు, సంబంధిత శాఖల అధికారులు హాజరయ్యారు.

సమావేశంలో మాట్లాడుతున్న జెసి సాయికాంత్‌వర్మ

'చెకుముకి' ఆహ్వాన సంఘం ఏర్పాటు

ప్రజాశక్తి-కడప అర్బన్

చెకుముకి సైన్సు సంబరాల ఆహ్వాన సంఘం సభ్యులు

జనవిజ్ఞాన వేదిక జనవరి 7, 8 తేదీలలో నిర్వహించే రాష్ట్రస్థాయి సంబరాలకు ఆహ్వాన సంఘం ఏర్పడిందని రాష్ట్ర అధ్యక్షులు రాజశేఖర్ రాహుల్ తెలియజేశారు. సోమవారం సిపి బ్రౌన్ భాషా పరిశోధన కేంద్రంలో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 33 ఏళ్లుగా చెకుముకి సైన్స్ సంబరాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ ఏడాది 8, 9, 10 తరగతుల విద్యార్థులు దాదాపు 5 లక్షల మందికి పైగా రాష్ట్రవ్యాప్తంగా పాల్గొన్నారని, మండల స్థాయి నవంబర్ 18న, జిల్లాస్థాయి డిసెంబర్ 10, 11న, రాష్ట్రస్థాయి జనవరి 7, 8, 9 తేదీలలో కడపలో నిర్వహిస్తున్నామని చెప్పారు. కార్యక్రమం నిర్వహించడం కోసం ఆహ్వాన సంఘాన్ని ఏర్పాటు చేశామన్నారు. ఆహ్వాన సంఘం గౌరవాధ్యక్షులుగా డాక్టర్ పి.బాలిరెడ్డి, కార్యనిర్వాహక అధ్యక్షులుగా తవ్వా సురేష్, దేవదత్తం, గౌరవ సలహాదారులుగా ప్రొఫెసర్ వెంకట్రామిరెడ్డి, రఘునాథరెడ్డి, గోపాల్, ప్రధాన కార్యదర్శిగా వెంకటసుబ్బయ్య, కోశాధికారిగా సరస్వతి ఎన్నిక య్యారు. ఈ ఆహ్వాన సంఘంలో డాక్టర్ సుధాకర్, డాక్టర్ జగదీష్, సునీత రంగ నాయకులు, బాల బయన్న, వెంకటేశ్వర్లు, శ్రీరాములు, కామేశ్వరమ్మ, షామీర్‌బాషా, అబ్దుల్ కరీముల్లా, డాక్టర్ వసుధ, పద్మావతి ,శ్రీనివాసులు, వసంత్, మురళి గుప్తా ,గౌరీ శంకర్,డాక్టర్ గేయానంద్, యూటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి లక్ష్మి రాజా, 147 మంది డాక్టర్లు, ఇంజినీర్లు, కరస్పాండెంట్లు, ప్రధానో పాధ్యాయులు, ఉపాధ్యాయులు, అధికారులు ఆహ్వాన సంఘంలో భాగస్వాములయ్యారని తెలిపారు.

పుష్పాలంకరణ పోటీలు

కలసపాడు : స్థానిక సెయింట్ ఆంటోనీస్ ఇంగ్లీష్ మీడియం ఉన్నత పాఠశాలలో బాలల దినోత్సవ సందర్భంగా సోమవారం విద్యార్థులకు పుష్పాలంకరణ పోటీలు నిర్వహించారు. గెలుపొందిన వారికి ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు బాలల దినోత్సవం రోజున ప్రదానం చేస్తారని కరెస్పాండెంట్ చిత్రా, రాజశేఖర్‌రెడ్డి, పిన్సిపల్ చిత్రా ,ప్రభావతి తెలిపారు.

గాంధీనగర్ పాఠశాలలో కమిషనర్ తనిఖీ

కడప అర్బన్ : నగరపాలక సంస్థ కమిషనర్ సూర్య సాయి ప్రవీణ్ చంద్ సోమవారం మధ్యాహ్నం మున్సిపల్ హై స్కూల్ గాంధీనగర్ పాఠశాలను ఆకస్మిక తనిఖీ చేశారు. అందులో భాగంగా ఉపాధ్యాయుల హాజరు పట్టికను పరిశీలించారు. అనంతరం ఉపాధ్యాయులతో మాట్లాడుతూ విద్యార్థులకు విద్యాబోధన చక్కగా అర్థమయ్యే విధంగా పాఠాలను బోధించాలని తెలిపారు. విద్యను అభ్యసించేటప్పుడు విద్యార్థులు అందరూ చదువుతున్న పాఠాలను క్షుణ్ణంగా పరిశీలించి వాటిని సులభతరంగా గుర్తుపెట్టుకునే విధంగా ఉండాలని తెలిపారు.

ఉపాధ్యాయులతో మాట్లాడుతున్నకమిషనర్

నేడు కేంద్ర మంత్రి జిల్లా పర్యటన

ప్రజాశక్తి-కడప అర్బన్

కేంద్ర సామాజిక న్యాయం, సాధికారత సహాయ మంత్రి ఏ. నారాయణ స్వామి జిల్లా పర్యటనను విజయవంతం చేయాలని జెసి సి.ఎం. సాయికాంత్ వర్మ సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ నెల 8న జిల్లాకు రానున్న నేపథ్యంలో సోమవారం కలెక్టరేట్ లోని తన ఛాంబర్లో జెసి సాయికాంత్ వర్మ సంబంధిత ఏర్పాట్లపై అసిస్టెంట్ కలెక్టర్ రాహుల్ మీనా, కడప నగర కమిషనర్ జి.ఎస్.ఎస్. ప్రవీణ్ చంద్, అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జెసి మాట్లాడుతూ కేంద్ర మంత్రి నిర్వహించే సమీక్షా సమావేశానికి సంబంధిత శాఖల జిల్లా అధికారులు అభివృద్ధి నివేదికలతో హాజరు కావాలన్నారు. అలాగే నగరంలోని చెమ్ముమియపేట బాలికల ఉన్నత పాఠశాలను తనిఖీ చేశారు. పాఠశాల గదులను, మ్యూజిక్ పరికరాలను, పరిసరాలను పరిశీలించారు. ఆయన వెంట డిఇఒ చెప్పలి దేవరాజు, సమగ్ర శిక్ష జిల్లా పథకాధిక అధికారి డాక్టర్ అంబవరం ప్రభాకర్ రెడ్డి, కడప మండల విద్యాశాఖ అధికారి పాలెం నారాయణ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు మేరీ ఉన్నారు.

ఎస్‌టి జాబితాలో చేర్చవద్దు

ప్రజాశక్తి - కడప అర్బన్

నిరసన తెలియజేస్తున్న జిల్లా గిరిజన జెఎసి నాయకులు

బోయ, బెంతో, ఒరియా అయిన బిసి కులాలను ఎస్‌టి జాబితాలో చేర్చకూడదని జిల్లా గిరిజన జెఎసి నాయకులు కోరారు. సోమవారం స్పందన హాలులో అధికారులకు వినతిపత్రం అందజేశారు. డాక్టర్. బాబా సాహెబ్ అంబేత్కర్ విగ్రహానికి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా డాక్టర్ శివ నాయక్ మాట్లాడుతూ అభివృద్ధి చెందిన బిసి కులాలను ఎస్‌టి జాబితాలో చేరిస్తే గిరిజనులకు మనుగడ లేకుండా పోతుందని పేర్కొన్నారు. అభివృద్ధికి నోచుకోక వెనుక బాటులోనే ఉంటారని చెప్పారు. ముఖ్యమంత్రి స్పందించి వన్ మెన్ కమిషన్ జీవో నంబరు 52 రద్దు చేసి గిరిజనుల అభివృద్ధికి నోచుకోవాలని కోరారు. కార్యక్రమంలో రామూర్తి నాయక్, రమేష్ నాయక్, నాగేంద్ర నాయక్, రవి కుమార్, జగన్ నాయక్, వెంకట సుబ్బయ్య, కృష్ణ నాయక్, అనిల్ నాయక్, రవి నాయక్ పాల్గొన్నారు.

అన్నదానం గొప్పది : ఎంఎల్‌ఎ

చెన్నూరు : కార్తీక మాసంలో శివాలయాలకు వచ్చే భక్తులకు అన్నదాన కార్యక్రమాలు చేపట్టడం ఎంతో పుణ్య కార్యమని కమలాపురం శాసనసభ్యులు పోచమ్మ రెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి అన్నారు. సోమవారం మండలంలోని శివాల్‌పల్లి వద్ద వెలసిన శ్రీ కాశీ విశ్వనాథ స్వామి ఆలయంలో వైసిపి పార్టీ నేత రామ సుబ్బారెడ్డి ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. అనంతరం ఆలయ ఛైర్మన్ జి శివారెడ్డి ఎమ్మెల్యేను శాలువాతో సత్క రించారు. కార్యక్రమంలో ఎంపిపి చీర్ల సురేష్ యాదవ్, ఉప మండల అధ్యక్షుడు ఆర్ఎస్‌ఆర్ (చిన్న) జి.ఎన్ భాస్కర్‌రెడ్డి, మాసిమ బాబు, శివాలపల్లి సర్పంచ్ సుదర్శన్‌రెడ్డి, ఎంపిటిసి నాగిరెడ్డి, రాచనాయపల్లి సర్పంచ్ నారాయణరెడ్డి, పెద్ద పుల్లయ్య పాల్గొన్నారు.

యుటిఎఫ్ జిల్లా సిపిఎస్ కన్వీనర్‌గా సుదర్శన్ ఎన్నిక

ప్రజాశక్తి - కడప అర్బన్

యుటిఎఫ్ కడప జిల్లా శాఖ ఆధ్వర్యంలో జిల్లా అధ్యక్షులు మాదన విజయ కుమార్ అధ్యక్షతన నిర్వహించిన సిపిఎస్ సదస్సులో జిల్లా నూతన కన్వీనర్ గా చిట్టి బోయిన సుదర్శన్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా సుదర్శన్ మాట్లాడుతూ సిపిఎస్ రద్దు చేసి ఓపిఎస్ అమలు చేసే వరకు ఉద్యమాలను ఉధృతం చేస్తామని తెలిపారు. యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి లక్ష్మీరాజ మాట్లాడుతూ నూతన కమిటీ సిపిఎస్ రద్దు కోసం నిర్వహించే కార్యక్రమాల్లో ఐక్యంగా సిపిఎస్ ఉద్యోగులు, ఉపాధ్యాయులు పాల్గొని ఉద్యమాలు జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. జిల్లా సిపిఎస్ నూతన కమిటీ కన్వీనర్‌తో పాటు పదిమంది కో-కన్వీనర్లను కూడా ఎన్నుకున్నారు. కార్యక్రమంలో యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి పాలెం మహేష్ బాబు, జిల్లా కోశాధికారి నరసింహారావు, జిల్లా కార్యదర్శి దావుద్దీన్, ఆడిట్ కమిటీ కన్వీనర్ ప్రభాకర్, నాయకులు సునీల్, చెన్నకేశవులు, బాబు, నిజాముద్దీన్ పాల్గొన్నారు.

బధిరుల సంఘం రాష్ట్ర అధ్యక్షులుగా ధరణి కుమారి

ప్రజాశక్తి- కడప అర్బన్

రాష్ట్రస్థాయి మహిళా బధిరుల సంఘం అధ్యక్షులుగా ఎన్.ధరణి కుమారి ఎన్నికయ్యారు. ఈనెల 6న విజయవాడలో మహిళ బధిరుల రాష్ట్రస్థాయి ఎన్నికలు నిర్వహించారు. వివిధ జిల్లాల మహిళా బధిరులు కడప జిల్లాకు చెందిన ఎన్. ధరణి కుమారిని ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్రంలోని మహిళా బధిరుల సమస్యలపై దృష్టి సారించి పరిష్కారానికి కృషి చేస్తానని చెప్పారు. తనను రాష్ట్ర అధ్యక్షురాలిగా ఎన్నకోవడం పట్ల హర్షం ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలిపారు. అలాగే బదిరుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా సిహెచ్. అరుణ కుమారిని ఎన్నుకున్నారు.

9న కోటి దీపోత్సవం

ప్రజాశక్తి - వల్లూరు

కమలాపురం మండలం శ్రీ రామాపురం పుణ్య క్షేత్రంలోని శ్రీ మహాలక్ష్మీ మోక్ష నారాయణ స్వామి శ్రీ వల్లి దేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయంలో కార్తీక మాసం కృత్తిక నక్షత్రం సందర్భంగా ఈనెల 9న సాయంత్రం కోటి మహా దీపోత్సవం నిర్వహించనున్నారు. ప్రతి సంవత్సరమూ కార్తీక మాసంలో కృత్తిక నక్షత్ర యుక్తంగా వచ్చే కార్తీక పౌర్ణమి పర్వదినాన్ని పురస్కరించుకుని ఆలయంలో కోటి మహా దీపోత్సవం నిర్వహిస్తుంటారు. ఈ సంవత్సరం పౌర్ణమి పర్వదినం రోజున కృత్తిక నక్షత్రం లేకపోవడంతో పాటు చంద్ర గ్రహణం ప్రభావం ఉండటంతో కృత్తిక నక్షత్రం సంపూర్ణంగా ఉన్న బుధవారం రోజు ఆలయంలో కోటి మహ దీపోత్సవం నిర్వహిస్తున్నారు. ఇందుకోసం ఆలయ ప్రధాన సేవకులు కాశీ భట్ల సత్య సాయినాథ్ శర్మ ఆధ్వర్యంలో ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ సందర్భంగా ఆలయంలో బుధవారం కాలసర్ప దోష నివృత్తి హోమాలు, అభిషేకాలు, ప్రత్యేక పూజలు నిర్వహిస్తామని ఆలయ అర్చకులు జగదీష్ శర్మ, ప్రదీప్ శర్మ తెలిపారు.

అనాథలకు దుప్పట్లు పంపిణీ

పోరుమామిళ్ల : రోడ్లపై చలికి వణుకుతూ ఇబ్బంది పడుతున్న అనాథలకు వివేకానంద ఫౌండేషన్ సంస్థ ఆధ్వర్యంలో సోమవారం దుప్పట్లను పంపిణీ చేశారు. దట్టమైన నల్లమల్ల అడవిలోని జ్యోతి క్షేత్రంలో సేద తీరుతున్న వారికి, పట్టణంలో రోడ్డుపై భిక్షాటన చేసే వారికి ఫౌండేషన్ ఆధ్వర్యంలో దుప్పట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో వ్యవస్థాపకులు పాపిజెన్ని రామకృష్ణారెడ్డి, సంస్థ ప్రతినిధులు లక్కిరెడ్డి రవీంద్రారెడ్డి, మాచిరెడ్డి శ్రీనివాసరెడ్డి, బొజ్జ ప్రసాద్, సుంకే వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

డిజిటల్ లైబ్రరీ భవన నిర్మాణానికి భూమిపూజ

ప్రజాశక్తి- పోరుమామిళ్ల రూపల్



భూమిపూజ చేస్తున్న ఎమ్మెల్సీ డి.సి.గోవిందరెడ్డి

స్థానిక పంచాయతీ కార్యాలయ ప్రాంగణంలో రూ. 17 లక్షల తో డిజిటల్ లైబ్రరీ భవనానికి ఎమ్మెల్సీ డి.సి. గోవిందరెడ్డి సోమవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజాభివృద్ధికి విద్య మూలమని, విద్య ద్వారా ప్రతి ఒక్కరూ జ్ఞానాన్ని పెంపొం దించుకోవచ్చు అని పేర్కొన్నారు. డిజిటల్ లైబ్రరీ విద్యార్థులకు ఎంతో ఉపయో గపడుతుంది అని తెలిపారు. సర్పంచ్ యనమల సుధాకర్ మాట్లాడుతూ డిజిటల్ లైబ్రరీ విద్యార్థులకు కాంపిటీషన్ పరీక్షలలో ఎంతో ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్ సత్యనారాయణ రెడ్డి, ఎంపిడిఒ నూర్జహాన్, తహశీల్దార్ విజయ్ కుమారి, రంగసముద్రం గ్రామపంచాయతీ సర్పంచ్ చిత్త రవి ప్రకాష్ రెడ్డి, జడ్‌పిటిసి ముత్యాల ప్రసాద్, ఉపసర్పంచ్ రాళ్లపల్లి రవి, మాజీ ఉపసర్పంచి నరసింహులు, వార్డు మెంబర్లు హుస్సేన్ పీరా పాల్గొన్నారు.

వార్డు సమస్యల్ని పరిష్కరిస్తాం

ప్రజాశక్తి - పులివెందుల టౌన్

పులివెందులలోని ఆయా వార్డుల్లో ఉన్న సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తామని వైసిపి మున్సిపల్ ఇన్‌ఛార్జి వైఎస్ మనోహర్‌రెడ్డి తెలిపారు. వార్డు పర్యటనలో భాగంగా సోమవారం పట్టణ పరిధిలోని చిన్న కొండారెడ్డి కాలనీలో ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా మనోహర్‌రెడ్డి అక్కడ నీటి సరఫరా సక్రమంగా వస్తోందా, చెత్త సేకరణ వాహనాలు సమయానికి వస్తున్నాయా అనే అంశాలపై ఆరా తీశారు. ఏవైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తెస్తే వాటిని వెంటనే పరిష్కరించేందుకు కృషి చేస్తానని పేర్కొన్నారు. కార్యక్రమంలో పౌరసరఫరాల శాఖ రాష్ట్ర డైరెక్టర్ హాలు గంగాధరరెడ్డి, కమిషనర్ నరసింహారెడ్డి, డిఇ గురుప్ప పాల్గొన్నారు.

సమస్యలు వింటున్న వైఎస్ మనోహర్‌రెడ్డి

పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలి

ప్రజాశక్తి - పులివెందుల రూరల్

పరిసరాల పరిశుభ్రంగా ఉంచుకోవాలని 4వ వార్డు కౌన్సిలర్ పార్నపల్లి కిషోర్ సూచించారు. తడి, పొడి చెత్తకు సంబంధించి సోమవారం ఆయన తన వార్డులో ప్రజలకు అవగాహన కల్పించారు. ముఖ్యంగా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం వల్ల రోగాలు దరి చేరవని వివరించారు. చెత్తను రోడ్లపై వేయకూడదని, మున్సిపాలిటీ వ్యాన్‌లోనే వేయాలని సూచించారు. ఏ సమస్య ఉన్న తమ దృష్టికి తీసుకురావాలని కిషోర్ కోరారు.

క్రైం కార్నర్

ఆటో, ఇన్నోవా కారు ఢీ : ఒకరు మృతి

- మరో ముగ్గురికి గాయాలు

ప్రజాశక్తి - జమ్మలమడుగు రూరల్

మండల పరిధిలోని ప్రముఖ పర్యాటక కేంద్రమైన గండికోట పెద్దకోన మలుపు దగ్గర ఆదివారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో ఆటో డ్రైవర్ తిమ్మయ్య (35) అక్కడికక్కడే మృతి చెందగా, మరో ముగ్గురు గాయపడ్డారు. వివరాలిలా ఉన్నాయి.. జమ్మలమడుగు వైపుగా వెళుతున్న ఇన్నోవా (ఎపి27బిబి 2628), తిరుమల దైవ దర్శనానంతరం ముద్దనూరు రైల్వేస్టేషన్‌లో దిగి ఆటోలో స్వగ్రామం గండికోటకు బయల్దేరారు. మార్గమధ్యంలో పూర్వ బొమ్మేపల్లెలో ఆదివారం రాత్రి 11 గంటల సమయంలో ప్రమాదం చోటుచేసుకుంది. మృతుడి మరదలు, తోడు అల్లుడు, బంధువులను వారి ఇంటి వద్ద వదిలి గండికోట వెళుతూ ఉండగా ఇన్నోవా కారు డ్రైవర్ మద్యం మత్తులో అతి వేగంగా ఆటోను ఢీ కొన్నాడు. ఆటోలో ఒకే కుటుంబానికి చెందినవారున్నారు. మృతుడి భార్య బాల గురమ్మకు మూగదెబ్బలు తగలగా, అత్త ఎం.రామలక్ష్మమ్మ, మేనల్లుడు ఎం.గురుజాషువా గాయపడ్డారు. మెరుగైన వైద్యం కోసం తిరుపతికి తరలించారు. సమాచారం అందుకున్న వెంటనే అర్బన్ సిఐ సదాశివయ్య తన సిబ్బంది సంఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాన్ని పోస్టుమార్టం కోసం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. సోమవారం ఉదయం బాధిత కుటుంబాన్ని పరామర్శించిన జమ్మలమడుగు టిడిపి ఇన్‌ఛార్జి సి.భూపేష్‌రెడ్డి మాట్లాడుతూ బాధిత కుటుంబానికి అన్ని విధాల న్యాయం జరిగేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. మృతుడి బంధువుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు. ఇన్నోవా కారును స్టేషన్‌కు తరలించారు.

మృతుడు తిమ్మయ్య (ఫైల్‌ఫోటో)

రైలు ఢీకొని గుర్తుతెలియని వ్యక్తి..

ఎర్రగుంట్ల : ఎర్రగుంట్ల రైల్వేస్టేషన్ పరిధిలో సోమవారం తెల్లవారుజామున తిరుపతి నుంచి కొల్హాపూర్ వెళ్లే హరిప్రియ ఎక్స్‌ప్రెస్ రైలు ఢీకొని గుర్తుతెలియని వ్యక్తి మృతి చెందినట్లు రైల్వే ఎస్ఐ వర్మ తెలిపారు. ఎస్ఐ తెలిపిన మేరకు.. మృతుడు బ్లూ రంగు చొక్కా, సిమెంట్ రంగు ప్యాంటు ధరించి ఉన్నాడు. అతని ఆచూకీ తెలిసిన వారు ఎర్రగుంట్ల రైల్వే పోలీస్‌స్టేషన్, రైల్వే ఎస్ఐ ఫోన్ నంబర్ 94406 27658కు సమాచారమివ్వాలని ఆయన కోరారు. పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని ప్రొద్దుటూరు ప్రభుత్వ ఆస్పత్రికి తరలించినట్లు తెలిపారు.

దుకాణాదారుల మధ్య ఘర్షణ

ప్రజాశక్తి - బ్రహ్మంగారిమఠం

బ్రహ్మంగారిమఠం మాడవీధుల్లో సోమవారం దుకాణాదారులు ఘర్షణకు దిగారు. ఈశ్వరీదేవి అమ్మవారి మఠం ఎదురుగా ఉన్న వ్యాపారులు పోటీ తత్వంలో భాగంగా దుకాణాలను నడివీధిలోకి ఉంచి కేకలు వేస్తూ అమ్మకాలు చేస్తుంటారు. ఈ నేపథ్యంలో ఇరువురి మధ్య పోటీ పెరిగి ఒకరిపై ఒకరు విమర్శలు చేసుకూంటూ సహనం కోల్పోయి కర్రలతో కొట్టుకున్నారు. దీంతో అక్కడ ఉన్న భక్తులు భయభ్రాంతులకు గురై పరుగులు తీశారు. ఘర్షణలో శివ అనే యువకుడి తలకు తీవ్రగాయాలయ్యాయి. ఆ మేరకు బాధితుడు పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా.. వెంటనే పోలీసులు గాయపడిన శివను ప్రయివేటు వాహనం ద్వారా ప్రొద్దుటూరు ప్రభుత్వాసుపత్రికి తరలించారు. సంఘటన స్థలానికి చేరుకుని పోలీసులు విచారించారు. వ్యాపారులు నడిరోడ్డుపై దుకాణాలను నిర్వహిస్తున్నా నాయకులు, అధికారులు పట్టించుకోవడంలేదని భక్తులు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు ఇలాంటి సంఘటనలు చోటుచేసుకోకుండా చర్యలు చేపట్టాలని పలువురు సూచిస్తున్నారు.

గాయపడిన శివ

ఎర్రగుంట్లలో చోరీ

ప్రజాశక్తి - ఎర్రగుంట్ల

స్థానిక వేంపల్లి రోడ్డులోని ఆసనం వీధిలో నాగేళ్ల రాఘవరెడ్డి ఇంట్లో సోమవారం వేకువజామున దొంగతనం జరిగినట్లు సిఐ మంజునాథరెడ్డి తెలిపారు. ఆయన తెలిపిన మేరకు వివరాలిలా ఉన్నాయి.. రాఘవరెడ్డి తన కుటుంబంతో కలిసి పని నిమిత్తం వేరే ఊరు వెళ్లారు. ఈ సమయంలో ఇంట్లోని బీరువాను పగులగొట్టి అందులోని 8.5తులాల బంగారం, రూ.7వేల నగదు గుర్తుతెలియని దుండగులు అపహరించారు. అలాగే పక్కనే ఉన్న వేరొకరి ఇంట్లో కూడా విఫలయత్నం చేశారని సిఐ తెలిపారు. ఊరి వెళ్లిన రాఘవరెడ్డి కుటుంబం సోమవారం ఉదయం వచ్చి చూడగా తలుపులు, బీరువా పగులగొట్టి ఉన్నాయి. వెంటనే పోలీసులకు సమాచారమిచ్చారు. సిఐ, ఎస్ఐ కృష్ణయ్య సంఘటనాస్థలాన్ని పరిశీలించారు. డాగ్ స్క్వాడ్, క్లూస్ టీం ఆధారాలు సేకరించారు. ఇంటి యజమానులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు సిఐ తెలిపారు.

బీరువా పగులగొట్టిన దుండగులు

16 మద్యం బాటిళ్లు స్వాధీనం

ప్రజాశక్తి - వేంపల్లె

నిబంధనలకు విరుద్ధంగా విక్రయాలు చేస్తున్న 16 మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకొన్నట్లు సిఐ వెంకటేశ్వర్లు చెప్పారు. సమాచారం మేరకు సోమవారం స్థానిక గరుగు వీధిలోని ఆయా ప్రాంతాల్లో తనిఖీలు చేశామన్నారు. మల్లెల కేశవులు అనే వ్యక్తి మద్యం విక్రయాలు చేస్తున్న విషయం బయటపడింది. దీంతో కేశవులను అరెస్టు చేశామని సిఐ తెలిపారు. ఈదాడుల్లో ఎస్ఐ తిరుపాల్ నాయక్, కానిస్టేబుళ్లు పాల్గొన్నారు.

మద్యం బాటిళ్లతో సిఐ, ఎస్ఐ

పెరిగిన ఉల్లి ధరలు

- క్వింటా రూ.700 నుంచి రూ.1800.. రైతుల్లో హర్షం

జిల్లెలగాలికొట్టాల వద్ద అమ్మకానికి సిద్ధంగా ఉన్న ఉల్లిగడ్డలు

ప్రజాశక్తి - చాపాడు

మైదుకూరు నియోజకవర్గ వ్యాప్తంగా ఉల్లిపంట వేల ఎకరాల్లో సాగైంది. ప్రస్తుతం పంట చేతికి అందే సమయంలో వరుస వర్షాలతో పంట పూర్తిగా దెబ్బతింది. నూర్పిడి చేసిన ఉల్లి పంట వర్షానికి తడుస్తూ ఉండడంతో పంట రంగు మారి ధరలు అమాంతంగా తగ్గాయి. మైదుకూరు నియోజకవర్గంలో దువ్వూరు, మైదుకూరు మండలాల్లో 5వేల ఎకరాల్లో ఉల్లి పంటను రైతులు సాగు చేశారు. చాపాడు, మఠం, ఖాజీపేట మండలాల్లో 200 ఎకరాల్లో ఉల్లి పంటను రైతులు సాగు చేశారు. ప్రస్తుతం పంట పూర్తిగా నూర్పిడైంది. వంద కిలోల ఉల్లి ధర గత వారం వరకు రూ.700 ఉండేది. ప్రస్తుతం రూ.1800 పెరిగింది. రైతులు నూర్పిడి చేసిన సమయంలో అధిక నాణ్యత కరువయ్యాయి. నూర్పిడి చేసి రంగు మారిన ఉల్లిని కొనుగోలు చేయాలని వ్యాపారస్తులను వేడుకున్నా వారు పొలాల వైపు కూడా చూడలేదు. దీంతో రైతులు పంటను అధికంగా ఉన్నంతలో అమ్ముకోవాలని చూస్తున్నారు. నూర్పిడి చివరి దశలో ఉండగా ధరలు అమాంతంగా పెరిగిపోయాయి. దీంతో రైతులు తీవ్ర ఆవేదన చెందుతున్నారు. దువ్వూరు మండలంలో నాగాయపల్లి, చల్లబసాయపల్లి, బాలాయపల్లి, మదిరేపల్లి, గుడిపాడు, రామాపురం, మైదుకూరు మండలంలో శ్రీనగరం, కేశలింగాయపల్లి, బండివారిపల్లి, చిన్నయ్యగారిపల్లి, వనిపెంట గ్రామాల పరిధిలో ఉల్లి పంటను రైతులు సాగు చేశారు.

అన్ని రంగాల్లో సమగ్రాభివృద్ధి : ఎమ్మెల్యే

ప్రజాశక్తి - ప్రొద్దుటూరు (పుట్టపర్తి సర్కిల్)

ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సహాయ సహకారాలతో ప్రొద్దుటూరును అన్ని రంగాల్లో సమగ్రాభివృద్ధి చెందేలా ప్రణాళికలు రూపొందించి, పనులను చేపట్టనున్నట్లు ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్‌రెడ్డి పేర్కొన్నారు. పట్టణంలోని వైఎంఆర్ కాలనీ వాసవీ కల్యాణమండపం సమీపంలో సోమవారం రూ.12లక్షలతో చేపట్టనున్న రోడ్డు, డ్రయినేజీ పనులకు ఆయన భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రొద్దుటూరుకు రూ.520 కోట్ల నిధులను ప్రభుత్వం మంజూరు చేసిందన్నారు. అలాగే వివిధ పథకాల ద్వారా పేద మహిళలకు సుమారు రూ.వెయ్యికోట్లు విడుదల చేశామన్నారు. రూ.120 కోట్లతో మైలవరం రిజర్వాయర్ నుంచి పైపులైన్‌ల ద్వారా నీటిని పట్టణానికి సరఫరా చేయనున్నట్లు తెలిపారు. డిసెంబర్ 21 నాటికి నీటిని రప్పిస్తామన్నారు. అలాగే రామేశ్వరం పై ఓవర్ బ్రిడ్జి కోసం ప్రభుత్వం రూ.52 కోట్లు విడుదల చేసిందన్నారు. పనులు కూడా జరుగుతున్నాయన్నారు. మార్కెట్ ఆధునీకీకరణ కోసం రూ.53 కోట్లు మంజూరైందన్నారు. ఈ పనులను ఈనెల 15న మంత్రులు రోజా, ఆదిమూలం సురేష్, ఎంపీ అవినాష్‌రెడ్డి భూమిపూజ చేయనున్నట్లు తెలిపారు. అలాగే మైనార్టీ ఉర్దూ కళాశాలను మంజూరు చేయించామన్నారు. గత టిడిపి పాలనలో పట్టణానికి రూ.లక్ష కూడా ఖర్చు చేసిన పాపానపోలేదన్నారు. తాము చేస్తున్న అభివృద్ధిని చూసి శివసాయి అపార్ట్‌మెంట్ వారు అభినందన సభ ఏర్పాటు చేయడం ఎంతో స్ఫూర్తిదాయకమన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ బంగారు మునిరెడ్డి, వరికూటి ఓబులరెడ్డి పాల్గొన్నారు.

భూమిపూజ కార్యక్రమంలో ఎమ్మెల్యే, నాయకులు

హామీలపై ప్రధాని స్పష్టతనివ్వాలి : పిసిసి

మాట్లాడుతున్న పిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ తులసిరెడ్డి

ప్రజాశక్తి - వేంపల్లె

రాష్ట్రానికి ఇచ్చిన హామీలపై ప్రధాని మోడీ స్పష్టతనిచ్చి రాష్ట్ర పర్యటన చేపట్టాలని పిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ తులసిరెడ్డి డిమాండ్ చేశారు. వేంపల్లెలో సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్రానికి ప్రత్యేకహోదా అమలు చేస్తామని ప్రకటించాలన్నారు. ఉత్తరాంధ్రకు, రాయలసీమకు బుందేల్‌ఖండ్ తరహా ప్రత్యేక అభివృద్ధి ప్యాకేజీ నిధులు విడుదల చేయాలన్నారు. వాల్తేరు డివిజన్‌తో కూడిన విశాఖ రైల్వేజోన్ ప్రకటించాలని కోరారు. విశాఖ-చెన్నై పారిశ్రామిక కారిడార్‌కు నిధులు విడుదల చేయాలన్నారు. విశాఖ మెట్రో రైలు ప్రాజెక్టును, విజయవాడ మెట్రో రైలు ప్రాజెక్టును ప్రకటించాలని ఆయన కోరారు. విశాఖ స్టీల్ ప్లాంట్‌ను ప్రైవేట్ పరం చేయకుండా ప్రభుత్వ రంగంలోనే మరింత అభివృద్ధి చేస్తామని ప్రకటించాలన్నారు. కడప జిల్లాలో సెయిల్ ఆధ్వర్యంలో స్టీల్ ప్లాంట్ నిర్మించాలని కోరారు. ఆయా డిమాండ్ల సాధన కోసం రాష్ట్ర ప్రభుత్వం, స్థానిక, రాష్ట్ర బిజెపి నాయకత్వం ప్రధాని మంత్రి మీద, కేంద్ర ప్రభుత్వం మీద ఒత్తిడి తేవాలని తులసిరెడ్డి సూచించారు. ఇటీవల రాష్ట్రంలో విద్యుత్ ప్రమాదాలు అధికంగా చోటుచేసుకుంటున్నాయని, వాటిపై చర్యలు తీసుకోవాలని కోరారు. సమావేశంలో కాంగ్రెస్ నాయకులు ఉత్తన్న, సుబ్రహ్మణ్యం, రామకృష్ణ, శివ, చెన్న కేశవులు, బద్రీ రాఘవయ్య పాల్గొన్నారు.

సలహాదారులా.. స్వాహాదారులా..?

పొద్దుటూరు పుట్టపర్తి సర్కిల్ : జగన్ ప్రభుత్వం నియమించింది సలహాదారులనా లేక స్వాహాదారులనా అని పిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ నర్రెడ్డి తులసిరెడ్డి ప్రశ్నించారు. స్థానిక ఆర్అండ్‌బి అతిథిగృహంలో సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వం దాదాపు 50 మందిని సలహాదారులుగా నియమించిందన్నారు. ఒకొక్కరికి రూ.4 లక్షల నుంచి రూ.6 లక్షలు వరకు ప్రజాధనాన్ని అనవసరంగా ఖర్చు చేస్తోందన్నారు. గత మూడునాలుగేళ్లల్లో రూ.83 కోట్లు ఖర్చు చేసిందన్నారు. ఓవైపు ప్రభుత్వం ఆర్థిక సంక్షోభంలో ఉండగా సలహాలు స్వీకరించకుండా రాజకీయ పునరావాసం కోసం ఎడాపెడా సలహాదారులను నియమించి డబ్బు దుర్వినియోగం చేయడం భావ్యంకాదని సూచించారు. తన ఎన్నికల మేనిఫెస్టోలో దశలవారీగా మద్యపాన నిషేధం అమలు చేస్తామని వైసిపి పేర్కొని, ఆచరణలో మద్యపాన నిషాగా తయారు చేశారని విమర్శించారు. మద్యం, బీరు అమ్మకాలు గణనీయంగా పెరిగాయన్నారు. విద్యుత్ ప్రమాదాల నివారణపై ప్రభుత్వం దృష్టి సారించాలన్నారు. బాధితులకు ఎక్స్‌గ్రేషియా ఇచ్చి ఆదుకోవాలన్నారు. సమావేశంలో పొద్దుటూరు ఇన్‌ఛార్జి పూల నజీర్, జిల్లా ఉపాధ్యక్షుడు సుబ్రహ్మణ్య శర్మ, జిల్లా ప్రధాన కార్యదర్శి ఓబయ్య, కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షుడు కృష్ణారెడ్డి, లాజం, సుబ్బరాయుడు, రామిరెడ్డి, సైమన్, సాయి, జయరామిరెడ్డి ఉత్తన్న, ఖాజా, వెంకటేశు పాల్గొన్నారు.

ప్రజా సమస్యల పరిష్కారమే సిఎం ధ్యేయం : ఎంపీ

ప్రజాశక్తి - చక్రాయపేట

ప్రజా సమస్యల పరిష్కారమే సిఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి ధ్యేయ మని కడప ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి పేర్కొన్నారు. మండలంలోని నాగల గుట్టపల్లె (సురభి) రెడ్డివారిపల్లెలో సోమవారం ఆయన గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంక్షేమాలను పథకాలను అందజేయాలన్నారు. కార్యక్ర మంలో ఎంపిపి మాధవీబాలకృష్ణ, జడ్‌పిటిసి శివప్రసాద్‌రెడ్డి, వైసిపి నాయకులు, కార్యకర్తలు, అధికారులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి

ప్రభుత్వ పథకాల అమలుపై ఎమ్మెల్యే ఆరా

జమ్మలమడుగు : పట్టణంలోని 16వ వార్డులో సోమవారం ఎమ్మెల్యే డాక్టర్ మూలె సుధీర్‌రెడ్డి ప్రభుత్వ పథకాల అమలుపై ఆరా తీశారు. గడపగడపకు మనప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా ఆయన ప్రతి ఇంటికెళ్లారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రజల సమస్యలను తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సుపరిపాలన అందిస్తున్నారని తెలిపారు. ఏమైనా సమస్యలు ఉంటే నేరుగా తన దృష్టికి తేవాలన్నారు. విద్యుత్తు, మురికి కాలువలు, సిమెంట్ రోడ్లు, అర్హులకు ప్రభుత్వ పథకాలు అందకపోవడం, సచివాలయం సిబ్బంది, వాలంటీర్ల పనితీరుపై నేరుగా ప్రజలతో మాట్లాడి తెలుసుకున్నారు. ప్రజా సమస్యల పరిష్కారానికి తాను ముందున్నానని తెలిపారు. ఎల్లవేళలా ప్రజలకు అందుబాటులో ఉంటానని ఎమ్మెల్యే తెలిపారు. చేనేత కార్మికులకు ఎప్పటికీ వైసిపి ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ వేల్పుల శివమ్మ, వైస్ చైర్మన్ సింగరయ్య, పట్టణ అధ్యక్షులు పోరెడ్డి మహేశ్వర్‌రెడ్డి, శానిటరీ ఇన్‌స్పెక్టర్ నూర్‌బాషా, 16వ వార్డు వైసిపి ఇన్‌ఛార్జి మురళీకృష్ణ , సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు పాల్గొన్నారు.

మహిళలను సమస్యలు తెలుసుకుంటున్న ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి

విద్యార్థులు సేవాతత్వం అలవర్చుకోవాలి : ప్రిన్సిపల్

ప్రజాశక్తి - ప్రొద్దుటూరు (పుట్టపర్తి సర్కిల్)

సేవా కార్యక్రమాల్లో విద్యార్థులు పాల్గొనడం అభినందనీయమని లేపాక్షి డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ ఆర్.రామచంద్రారెడ్డి పేర్కొన్నారు. స్థానిక లేపాక్షి డిగ్రీ కళాశాలలో సోమవారం ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో స్టార్ ఫౌండేషన్ సౌజన్యంతో రక్తదాన శిబిరం నిర్వహించారు. ప్రభుత్వ ఆసుపత్రి బ్లడ్ బ్యాంక్ ఇన్‌ఛార్జి డాక్టర్ కవిత, బృందం పర్యవేక్షణలో రక్తదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. రక్తదాన శిబిరాన్ని ప్రిన్సిపల్ ప్రారంభించారు. స్టార్ ఫౌండేషన్ వ్యవస్థాపకుడు సిరాజుద్దీన్ మాట్లాడుతూ ఈ శిబిరంలో 32 మంది విద్యార్థులు రక్తదానం చేశారని తెలిపారు. రక్తదాన ఆవశ్యకతను అందరూ గుర్తించాలని సూచించారు. రక్తదాన శిబిరంలో పాల్గొనడం తమకు ఎంతో సంతోషంగా ఉందని, శర్మ సార్ తమను ఎంతో ప్రోత్సహించారని విద్యార్థులు తెలిపారు. శిబిరంలో ఎన్ఎస్ఎస్ పిఒ ఆర్.ఎన్.శర్మ, కామర్స్ అధ్యాపకులు పుల్లయ్య, అధ్యాపకులు పాల్గొన్నారు.

రక్తదానం చేస్తున్న లేపాక్షి విద్యార్థులు

IN THE COURT OF THE MOTOR ACCIDENTS CLAIMS TRIBUNAL IInd ADDITIONAL DIST JUDGE - PRODDATUR

M.V.O.P.NO: 100/2021

మూలే చంద్రశేఖర్ రెడ్డి, S/o రామచంద్రారెడ్డి, వయస్సు 19 సం॥రాలు, R/O మోరగుడి గ్రామం, చాపాడు మండలం, కడప జిల్లా. ...పిటిషనర్/క్లైమెంట్

Vs.

3. షేక్ సాదిక్ హుస్సేన్, S/o లేట్ మునీర్, R/O. D.No.25/137, మట్టిమసీద్ వీధి, ప్రొద్దుటూరు మండలం, కడప జిల్లా. ...రెస్పాండెంట్ నెం.3

అయితే ఈ నెంబర్‌లోని పిటిషనర్/క్లైమంట్ కాంపీజిషన్ కొరి పై M.V.O.P. దాఖలు చేసివున్నాడు. అయితే 3వ రెస్పాండెంట్ అయిన నీవు వెహికల్ డ్రైవర్‌గా ఉంటూ పై నెంబర్ M.V.O.P.లో సమన్స్ తీసుకోకుండా తప్పించుకొని తిరుగుచున్నావు. 3వ రెస్పాండెంట్ అయిన నీవు 11-11-2022 వ తేదీన పగలు 10.30 గం॥లకు పై కోర్టు యెదుట హాజరై ఆక్షేపణలు తెలుపకొనవలెయును. లేనంతట పరోక్షంగా తీర్మానించబడును.

సి.శ్యామసుందర్ రెడ్డి,
డి.బాబు
అడ్వకేట్స్, ప్రొద్దుటూరు.

PUBLIC NOTICE

To whom so ever it may concern, it is hereby informed to the general public, that the below schedule mentioned property owner namely Kudumula Venkata Pushpalatha who acquired the right over the same under a Registered Gift Deed dated 08.09.2022, Bearing Doc.No.12718/2022 from itslawful owner namely K.Venkata Narayana Reddy and since then she is inpeaceful possession and enjoyment of the said property till today without let or hindrance. The original link bearing Doc.No.653/1991 dated 25.03.1991pertaining to the schedule mentioned property was lost on 03.11.2022 nearPandu Ranga Swamy Temple, Proddatur. So, if anybody found the original link Doc.No.653/1991 dated 25.03.1991 or if anybody have any objections or disputes over the said property please inform the same in the below mentioned address within 7 days from the date of publication of this notice.

Schedule:- Residential vacant site having an extent of Ac.0.04 cents insy.No.274 situated at Ward No.17, Srinivasapuram fields, Kalvakatta Area Gopavaram Panchayat, Proddatur mandal, Proddatur Sub District, YSR Kadapa District., within the following boundaries:
East: Rastha:West: Site belongs to K.Venkata Pushpalatha. North: Site of A.Venkata Subbamma. South: 27 links wide rastha.

VANAMALA RAJESH,MBA., L.L.B.,
Advocate,
KADAPA. Cell: 7386915567.

పందుల పెంపకానికి స్థలం కేటాయింపు

ప్రజాశక్తి - బ్రహ్మంగారిమఠం

కమ్యూనిటీ డెవలప్‌మెంట్ కింద పందుల పెంపకానికి స్థలాన్ని కేటాయించినట్లు ఎంపిపి పి.వీరనారాయణరెడ్డి తెలిపారు. ఆ మేరకు ఎంపిడిఒ వెంగమునిరెడ్డి, మండల ప్రత్యేకాధికారి నరసింహారెడ్డి సోమవారం విలేకరులతో మాట్లాడుతూ మండలంలోని సోమిరెడ్డిపల్లి పంచాయతీ పరిధిలో పందులు అధిక సంఖ్యలో ఉన్నాయన్నారు. ఈ పరిస్థితుల్లో ఆరోగ్య సమస్యలు ఉత్పన్నమవుతున్నాయని స్పందనలో ఫిర్యాదు మేరకు స్పందించామన్నారు. తహశీల్దార్, ఎవిఒ, పందుల యాజమాన్యంతో గతంలో సమావేశం నిర్వహించారన్నారు. ఈ సందర్భంగా పందుల యాజమానులు పందుల పెంపకం కోసం స్థలం కావాలని కోరగా.. ఆర్డీఓ రెవెన్యూ డివిజనల్ అధికారి ఆకుల వెంకట రమణ ఆదేశాల మేరకు జంగంరాజు పల్లె గ్రామ పొలం సర్వే నెంబర్ 1014లో 1.50 ఎకరాలు భూమిని కేటాయించామన్నారు. వారం లోపు సోమిరెడ్డిపల్లి పంచాయతీ పరిధిలో తిరిగే పందులను పట్టుకొని కేటాయించిన స్థలంలోనే పెంపకం చేసుకోవాలన్నారు. నిబంధనలను అతిక్రమిస్తే ఎలాంటి నోటీసులేకుండా పంచాయతీ అధికారులే పందులను పట్టి బయటకు తరలిస్తారని పేర్కొన్నారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి ప్రభాకర్, స్థానికులు, పందుల యాజమానులు పాల్గొన్నారు.

స్థలం పత్రాన్ని అందజేస్తున్న ఎంపిపి వీరనారాయణరెడ్డి

సిఎంను విమర్శించే అర్హత లేదు

ప్రజాశక్తి - పులివెందుల రూరల్

ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని విమర్శించే అర్హత కాంగ్రెస్ పార్టీ నాయకుడు వేలూరు శ్రీనివాసరెడ్డికి లేదని వైసిపి పట్టణ విద్యార్థి విభాగం అధ్యక్షుడు పోరెడ్డి జస్వంత్‌రెడ్డి పేర్కొన్నారు. సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ వేలూరు శ్రీనివాసరెడ్డి సిఎంపై చేసిన విమర్శలు అర్థరహితమన్నారు. ప్రభుత్వం అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి పెట్టిందన్నారు. ఆ క్రమంలో అభివృద్ధి విస్తరణ చేయాల్సి వస్తుందన్నారు. అంతేగాని ఒకటేమి ఏదో జరుగుతుందని. మీ సొంత ఊర్లో ఏమి చేయాలనుకుంటున్నారని చేస్తున్న వ్యాఖ్యలు సరికాదన్నారు. పులివెందులలో నూతనంగా నిర్మించిన బస్టాండ్, మెడికల్ కాలేజి వంటి పనులకు శంకుస్థాపన చేసి 80 శాతం పనులు కూడా పూర్తయ్యాయని తెలిపారు. ఇప్పటినుంచి ఆలోచించి మంచి సలహాలియ్యాలే గాని, అర్థరహిత వ్యాఖ్యలు చేయడం సరికాదని హితువు పలికారు. కార్యక్రమంలో వైసిపి విద్యార్థి విభాగం నాయకులు మహేంద్ర, యోహాను, హనీఫ్, సుకూర్ పాల్గొన్నారు.

భూపేష్‌రెడ్డికి అండగా ఉంటాం

ప్రజాశక్తి - జమ్మలమడుగు రూరల్

జమ్మలమడుగు టిడిపి ఇన్‌ఛార్జి చదిపిరాళ్ల భూపేష్‌రెడ్డికి అండగా ఉంటామని ఆ పార్టీ మైనార్టీ రాష్ట్ర కార్యదర్శి కళాయగిరి ఖదీర్, జిల్లా కార్యదర్శులు రఫీ, సయ్యద్ పేర్కొన్నారు. స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో సోమవారం వారు పదవులు పొందిన తర్వాత మొదటిసారిగా భూపేష్‌రెడ్డిని కలిశారు. ఈ సందర్భంగా ముస్లిం నాయకులు మాట్లాడుతూ మైనార్టీ సభ్యులందరికీ అందుబాటులో ఉండి వారి సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తామన్నారు. 2024 ఎన్నికలలో భూపేష్‌రెడ్డి గెలుపు కోసం కృషి చేస్తామన్నారు. పదవి రావడానికి సహకరించిన భూపేష్‌రెడ్డికి, సీనియర్ నేత మాజీ ఎమ్మెల్సీ దేవగుడి నారాయణరెడ్డికి, ఎమ్మెల్సీ శివనాథ్‌రెడ్డికి, జిల్లా అధ్యక్షుడు, రాష్ట్ర అధ్యక్షులకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో మైనార్టీ నాయకులు మదర్సా హాఫీజ్ అబ్దుల్ రహమాన్, ముస్లిం మైనారిటీ పట్టణ అధ్యక్షుడు మహబూబ్ బాషా, నజీర్, మున్నా, మా బాషా, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

భూపేష్‌రెడ్డితో ముస్లిం మైనారిటీ కార్యదర్శులు

ముస్లిముల ప్రత్యేక ప్రార్థనలు

ప్రజాశక్తి - జమ్మలమడుగు

పట్టణంలోని మెయిన్ బజార్ వీధిలో ఉన్న జామియా మసీదులో పీఠాధిపతి సయ్యద్ షా సాదిక్ పాషా ఖాద్రి దస్తగిరి స్వామి పవిత్ర జ్ఞాపికలను సోమవారం సాయంత్రం భక్తులకు ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా ముస్లింలు వాటికి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ సందర్భంగా పీఠాధిపతి సాదిక్ పాషా ఖాద్రి మాట్లాడుతూ పేదలకు సాయం చేయడమే దైవత్వం అన్నారు. అన్నదానం చేశారు. కార్యక్రమంలో గురువులు సయ్యద్ షా నూరుల్లా పాషా ఖాద్రి, అసద్ పాషా ఖాద్రి, గౌస్ పాషా, యాసీన్ పాషా, తహసిన్ పాష, మోసిన్ పాషా, హసన్ పాషా, ఆతిఫ్ పాషా వారి కుటుంబికులు, ముస్లింలు పాల్గొన్నారు.

నేడు బ్రహ్మంగారి దర్శనాలు రద్దు

బ్రహ్మంగారిమఠం : చంద్రగ్రహణం కారణంగా జగద్గురు శ్రీమద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వాముల వారి దర్శనం మంగళవారం రద్దు చేసినట్లు పిట్ పర్సన్ శంకర్‌బాలాజీ తెలిపారు. స్వామి దర్శనం ఉదయం 9 గంటల వరకు ఉంటుందన్నారు. అనంతరం మరుసటి రోజు బుధవారం ఉదయం 6 గంటల వరకు చంద్రగ్రహణం కారణంగా ఆలయం మూసేస్తున్నట్లు పేర్కొన్నారు. ఆలయ సంప్రోక్షణ తర్వాత మళ్లీ దర్శనం ప్రారంభిస్తామన్నారు.

అల్లాడుపల్లెలో ఆకట్టుకున్న కోలాటం

చాపాడు : అల్లాడుపల్లె శ్రీవీరభద్రస్వామి దేవస్థాన సన్నిధిలో రెండవ కార్తిక సోమవారం ఏర్పాటు చేసిన కోలాటం అందరినీ ఆకట్టుకుంది. పెద్ద ఎత్తున అన్నదానం చేపట్టారు. రామచంద్ర గురువు ఆధ్వర్యంలో కోలాటం ప్రదర్శించారు. కార్యక్రమంలో ఆలయ చైర్మన్ వెంకటసుబ్బారెడ్డి, సర్పంచు కిషోర్‌కుమార్ రెడ్డి, ఆలయ అర్చకులు, సిబ్బంది పాల్గొన్నారు.

నాగనాథేశ్వర కోనలో అన్నదానం

ఖాజీపేట : పుల్లూరు సమీపంలో నాగ నాథేశ్వర కోనలో కార్తీక మాసం రెండో సోమవారం సందర్భంగా కాశినాయన ఆలయం వద్ద మల్లాయపల్లెకు చెందిన కాంట్రాక్టర్ ఇరగంరెడ్డి శేషారెడ్డి భక్తులకు అన్నదానం ఏర్పాటు చేశారు. ఆశ్రమ మేనే జర్ సుబ్బారెడ్డి పాల్గొన్నారు.

IN THE COURT OF THE HON'BLE ADDL SENIOR CIVIL JUDGE, KADAPA.

I.P.NO. 50/2020

M.Ramadas, S/o Ramaiah, Hindu, Aged 57 years D.No. 1/2498, A.P.H.B. Colony, Backside of Rajiv Park, Kadapa City. **...Petitioner**

Vs.

R3. Venkateswarlu, S/o Pitchaiah, Hindu Age 53 years, Business, D.NO.1/174, Bakarapeta, Angadiveedi, Kadapa City.
R15. P.Lakshumma, W/o Ramasubbaiah, Hindu Age 65 years, Housewife, D.No.36/255-2, Near Manasa Kalyana Mandapam, Kadapa City.
R25. C.Ramachandraiah, S/o C.Penchalaiah, Hindu Aged 65 years, Business, D.No.45/125, Nehru Nagar, Kadapa City.
R29. Hari Krishna, S/o Rama Subbaiah, Hindu aged 55 years, W/as a Teacher in Z.P.H.School, Challabasayapalli, Mydukuru Mandal, Kadapa Dist.
R30. Sai Prasad, S/o Venkateswarlu, Hindu Aged 65 years, Retired Teacher, D.No.42/169, Nabikota, Kadapa City. **...Respondents**

నోటీసు

ఇందుమూలముగా రెస్పాండెంట్స్ అయిన మీకు తెలియజేయడమేమనగా పైన తెలిపిన పిటిషనర్ మీ పైన అనగా R3, R15, R25, R29, R30 అయిన మీ పైన రాజశ్రీ కోర్టులో I.P. దాఖలు చేసి ఉన్నాడు. అట్టి I.P. దావా అనగా 08-11-2022 తేదీన రాజశ్రీ పై కోర్టులో వాయిదా ఉంటుఉన్నది. అట్టి వాయిదా నాడు ఎవరికైనను ఆక్షేపణలు ఉంటే రాజశ్రీ కోర్టులో మీరు గాని, మీ వకీలు ద్వారా గాని ఆక్షేపణలు తెలుపుకొనవలసినదిగా తెలియజేయడమైనది. లేనంతట మీ పరోక్షముగా తీర్మానించబడును.

V.RAMA MOHAN,
K.RAMA MOHAN
Advocates, KADAPA.